క్లుప్తంగా

బీచ్‌లో వ్యర్థాల తొలగింపు


తీరంలో చెత్తను సేకరిస్తున్న యువత

బీచ్ రోడ్డు: ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేస్తూ ప్రపంచ బ్రాండ్లు కలిగిన కంపెనీలు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన ప్లాస్టిక్‌ను సమాజానికి అందించాలని ప్లాస్టిక్స్ ఫర్ చేంజ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు ఎస్.సత్యవేణి, సిహెచ్.సంతోషి తెలిపారు. ఆదివారం ప్లాస్టిక్స్ ఫర్ చేంజ్, అసోసియేషన్ ఫర్ బ్రైట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సంయుక్తంగా బీచ్‌లో క్లీన్ అండ్ డ్రైవ్ నిర్వహించాయి. ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా సముద్ర జలరాశుల మనుగడ కష్టమౌతుందన్నారు. సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు అందరూ నడుం బిగించాలన్నారు. ఆర్కేబీచ్ నుంచి వైఎంసీఏ వరకు తీరాన్ని పరిశుభ్రం చేశారు. సేకరించిన చెత్తను జీవీఎంసీ సిబ్బందికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఏబీసీడీ సంస్థ ప్రతినిధులు అర్జున్, సన్యాసినాయుడు, యోగా ట్రైనర్ త్రినాథరావు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు అభాగ్యులు

ఆరిలోవ: వివిధ రాష్ట్రాలకు చెందిన నలుగురు వ్యక్తులను చేరదీసి తమ కుటుంబ సభ్యుల చెంతకు అప్పగించినట్లు రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ వై.శివనాగేంద్రరెడ్డి ఆదివారం తెలిపారు. ఆరు నెలల క్రితం గుజరాత్‌లో సూరత్ నుంచి విశాఖ వచ్చిన దీపక్ గోపాల్(38), బిహార్‌లో గయ నుంచి ఐదేళ్ల క్రితం విశాఖ వచ్చి అనాథగా ఉన్న వీరేంద్ర(35), ఏడేళ్ల క్రితం ఝార్కం జార్ఖండ్ నుంచి విశాఖ వచ్చిన ఫిల్‌మెన్(35), మూడేళ్ల క్రితం బిహార్‌లో బగల్‌పూర్ నుంచి విశాఖ వచ్చిన రోహిత్(30)కు ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ విశాఖలో ఆశ్రయమిచ్చి భోజనం, వైద్య సేవలు అందించారు. అనంతరం వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పూర్తి చిరునామాలు తెలుసుకొని ఇటీవల ఆయా రాష్ట్రాల్లో వారి ఇళ్లకు తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆశ్రయం ఇచ్చిన రెడ్‌క్రాస్ సిబ్బందిని ఆయన అభినందించారు.

సీతారామ సేవా సంఘం వన సమారాధన


వన సమారాధనలో పాల్గొన్న సీతారామ సేవా సంఘం సభ్యులు

మద్దిలపాలెం : జీవీఎంసీ 15వ వార్డులో పాత వెంకోజీపాలెం సీతారామ సేవా సంఘం సభ్యులు వన సమారాధాన కార్యక్రమాన్ని ఆదివారం శివాజీ పార్కులో నిర్వహించారు. ఈ కార్యక్రమం చిన్నారుల ఆట పాటలతో ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. పలు పోటీల విజేతలకు మాజీ డిప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు, సంఘం అధ్యక్షుడు భీమశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెలగా వెంకటరావు, కొళ్ల అప్పలరాజు, ఎ.శివప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత భోజనాల పంపిణీ


రోగులు, వారి సహాయకులకు భోజనాలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

మహారాణిపేట : ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి లో రోగులు, వారి సహాయకులకు మట్టపల్లి అనిష్, లలిత ఆధ్వర్యంలో ఉచిత భోజనాల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. శ్రీ స్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో భోజనాలు తయారు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రోగులు, వారి సహాయకులకు భోజనాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. సంస్థ అధ్యక్షుడు అప్పారావు మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి దూర ప్రాంతాల నుంచి వస్తున్న రోగులు వారి సహాయకులకు భోజనాలు అందించడం మంచి పరిణామమన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

- వైఎస్సార్‌సీపీ తూర్పు సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ
- 11వ వార్డులో పాదయాత్ర


బాలాజీనగర్‌లో మహిళతో మాట్లాడుతున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఆరిలోవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తెలిపారు. జీవీఎంసీ 11వ వార్డులో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. పార్టీ నాయకుడు గొలగాని శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి బాలాజీనగర్ ప్రాంతంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లిన ఎంపీకి స్థానిక మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. గత ప్రభుత్వాలు ఇప్పటి వరకు చేయలేని సంక్షేమం ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఎంపీ వివరించారు. సంక్షేమ ఫలాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారన్నారు. అందుకే మళ్లీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ జోష్

- ఉరకలెత్తిన ఉత్సాహం
- సందడి చేసిన యువత


అనూష పట్నాయిక్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న శిష్టకరణ సంఘం ప్రతినిధులు


నూతన సంవత్సర ఉత్సవాలకు సిద్ధంగా పూల బొకేలు

ఆరిలోవ : నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గ పరిధి గల్లీగల్లీలో హ్యాపీ న్యూ ఇయర్ సందడి నెలకొంది. మహిళలు ఇళ్ల ముందు పాత సంవత్సరానికి గుడ్‌బై చెబుతూ.. హ్యాపీ న్యూ ఇయర్-2024కి స్వాగతం పలుకుతూ వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. రంగు రంగుల ముగ్గులు వేసి.. వాటిపై చెమ్కీలు అద్ది అందంగా అలంకరించారు. రాత్రి 9 గంటల నుంచే న్యూఇయర్ సందడి నెలకొంది. రోడ్లపై యువకులు కేరింతలు కొడుతూ బైక్ డ్రైవ్ చేస్తూ ఎంజాయ్ చేశారు. రాత్రి 11 నుంచి కొత్త సంవత్సరం రాక కోసం ఎదురు చూశారు. సరిగ్గా 12 గంటలకు న్యూ ఇయర్‌ను ఆహ్వానిస్తూ పెద్ద ఎత్తున కేరింతలు కొడుతూ రోడ్లపై పరుగులు తీశారు. ప్రతి ఒక్కరికి న్యూ ఇయర్ విషెస్ చెబుతూ సందడి చేశారు.

కేక్‌లకు గిరాకీ..

న్యూ ఇయర్ సందర్భంగా బేకరీ దుకాణదారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ కేక్‌లను విరివిగా విక్రయించారు. కేజీ కేక్‌ను రూ.400 నుంచి రూ.500, ఐస్‌కేక్‌ను రూ.600 నుంచి రూ.700.. ఇలా విక్రయించారు. కేక్‌లు కొనుగోలు చేసేందుకు నగర ప్రజలు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. పలు చోట్ల కేకులు దొరక్క ఇబ్బంది పడ్డారు.

మద్యం దుకాణాల వద్ద..

మద్యం దుకాణాల వద్ద మందుబాబుల హడావుడి కనిపించింది. మద్యం కోసం పలు దుకాణాల వద్ద మందుప్రియులు క్యూలైన్‌లో వేచి మరీ మద్యం కొనుగోలు చేశారు. న్యూ ఇయర్‌ను ఎంజాయి చేశారు.

అనూష పట్నాయక్‌కు శుభాకాంక్షలు

బీచ్ రోడ్డు: రామ్‌నగర్‌లోని శిష్టకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనూష పట్నాయక్ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనూషకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమౌళి, రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షుడు ఎస్.ఎన్.కె.మహంతి, సలహాదారులు నాగేశ్వరరావు, దివాకర్‌రావు, ఏవీడీ ప్రసాదరావు, రామ్మోహన్, కృష్ణమోహన్, ఏపీఎస్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో సిరులతల్లి


అమ్మవారి దర్శనానికి వేచి ఉన్న భక్తులు

డాబాగార్డెన్స్ : మార్గశిర మాసోత్సవాల 18వ రోజు ఆదివారం కనకమహాలక్ష్మి అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 5 నుంచి 6 గంటల వరకు పంచామృతాభిషేకం, అమ్మవారికి సహస్రనామార్చన, 6 నుంచి 11 గంటల వరకు సర్వదర్శనం, 11.30 నుంచి 12 గంటల వరకు అమ్మవారికి పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం, 6 నుంచి 7 గంటల వరకు విశేష పంచామృతాభిషేకం, అష్టోత్తర నామార్చన పూజ, క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు.

జగన్నాథస్వామి ఆలయంలో అన్నదానం..

ఆదివారం మధ్యాహ్నం టౌన్‌కొత్తరోడ్డు సమీపాన గల జగన్నాథస్వామి ఆలయంలో 3 వేల మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల ను ఆకట్టుకున్నా యి. ఆలయ ఈ వో కె.శిరీష, ఏఈ వో కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు ముద్దాడ రమణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఆకట్టుకున్న మహిళల కోలాటం

7న బీసీ సామాజిక చైతన్య సభ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

బీచ్ రోడ్డు: ఈ నెల 7న బీసీ సామాజిక చైతన్య సభ పేరుతో బీజేపీ బహిరంగ సభ నిర్వహించనుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పార్టీ కార్యాలయంలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు బీసీలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జిల్లా అధ్యక్షుడు రవీంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వాక్‌థాన్


వాక్‌థాన్‌లో పాల్గొన్న సీఐ శ్రీనివాసరావు, యువతీ యువకులు

ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో ఆదివారం 5 కిలోమీటర్ల వాక్‌థాన్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. స్టీల్ రన్నర్స్ ఆధ్వర్యంలో 'సేఫ్ డ్రైవ్ - సేవ్ ది లైఫ్' నినాదంతో ఏర్పాటు చేసిన పరుగును స్టీల్‌ప్లాంట్ సీఐ వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా ప్రారంభించారు. యువత ముందుండి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తెలుగు తల్లి కూడలి నుంచి కూర్మన్నపాలెం ఆర్చి వరకు వెళ్లి వెనక్కి వచ్చేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీఐ కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో కూర్మన్నపాలెం, వడ్లపూడి, అగనంపూడి, సీఐఎస్ఎఫ్, టౌన్‌షిప్‌కు చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

తీరానికి కొట్టుకొచ్చిన తాబేలు కళేబరం



బీచ్ రోడ్డు: విశాఖ సాగర తీరానికి ఆదివారం రాత్రి ఓ తాబేలు కళేబరం కొట్టుకొచ్చింది. గుడ్లు పెట్టేందుకు ఇవి తీరానికి వచ్చే సమయంలో మత్స్యకారుల వలలకు చిక్కుకుని పడవల చక్రాలకు తగిలి ఇవి మృత్యువాత పడుతుంటాయని మత్స్యకారులు చెబుతున్నారు. అలాగే సముద్రంలో కాలుష్యం కారణంగా కూడా ఈ తాబేళ్లు చనిపోయి ఉండొచ్చని పలువురు భావిస్తున్నారు.

కొత్త వంతెనపై రాకపోకలు షురూ..


సూర్యతేజనగర్ వద్ద కొత్తగా నిర్మించిన బ్రిడ్జిపై రాకపోకలు సాగిస్తున్న వాహనచోదకులు

ఆరిలోవ: జీవీఎంసీ 12, 13 వార్డుల పరిధిలో సూర్యతేజనగర్ వద్ద కొత్తగా నిర్మించిన బ్రిడ్జి సిద్ధమైంది. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆదేశాలతో జీవీఎంసీ అధికారులు ఇక్కడ సుమారు మూడు నెలల్లో దీని పనులు పూర్తి చేశారు. ఇక్కడ ఒకే చోట ఎల్ ఆకారంలో రెండు బ్రిడ్జిలు నిర్మించారు. రెండు రోజుల క్రితం దీనికి రెండు వైపులా తారు రోడ్డు కూడా వేయడంతో ఇప్పుడు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చింది. నూతన సంవత్సరానికి కానుకగా ఈ వంతెన అందుబాటులోకి వచ్చిందని స్థానికులు భావిస్తున్నారు. దీనిపై ఎలాంటి ఇబ్బందిలేకుండా వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయి.

సామాజిక భవనం కోసం స్థలం కేటాయించాలి


ముడసర్లోవ పార్కు పిక్నిక్‌లో మాట్లాడుతున్న వేమన సంక్షేమ సంఘం ప్రతినిధులు

ఆరిలోవ: రెడ్డి సామాజిక వర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని వేమన సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రెడ్డి కుటుంబాల ఆత్మీయ కలయిక పేరుతో ముడసర్లోవ పార్కులో వనభోజన కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో సందడి చేశారు.

సంఘం అధ్యక్షుడు నీలాపు వివేకానందరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సామాజిక వర్గం పెద్దలు పలువురు పాల్గొని మాట్లాడారు. సామాజిక వర్గం సేవలు విస్తృతపరచడానికి భవన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. స్థలం కేటాయింపు కోసం అందరం కలసి కట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ స్థలం కేటాయింపు కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వీడీసీపీ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సత్తి రామకృష్ణా రెడ్డి, ఏయూ మాజీ వీసీ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డితో పాటు వరహాలురెడ్డి, ఆచార్య తిమ్మారెడ్డి, సత్తి నాగేశ్వరరెడ్డి, డి.నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్, డెయిరీ ఆవిష్కరిస్తున్న ఎంపీ ఎంవీవీ, ఉపాధ్యాయులు

ఆరిలోవ: జిల్లాలో స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్‌టీయూ), ప్రధానోపాధ్యాయుల సంఘం ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్, డెయిరీని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆదివారం ఆవిష్కరించారు. జీవీఎంసీ 11వ వార్డులో జరిగిన గడపగడపకు పాదయాత్రలో ఉన్న ఎంపీ ఎంవీవీని ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ముద్రించిన క్యాలెండర్, డెయిరీని వైఎస్సార్‌సీపీ నాయకుడు గొలగాని శ్రీనివాస్‌తో కలిసి ఆయన విడుదల చేశారు. ఉపాధ్యాయులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెదగదిలిలో మేయర్ క్యాంప్ కార్యాలయంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఉపాధ్యాయులతో కలిసి క్యాలెండర్, డెయిరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గొలగాని శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఇమంది పైడిరాజు, కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సింహాచలేశుడికి ఆర్జిత సేవలు

సింహాచలం: వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం ఆర్జిత సేవలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిను కల్యాణమండపంలోని వేదికపై అదిష్ఠింపజేసి అష్టోత్తరశత నామావళి పూజ చేశారు.

వెలమల సంక్షేమమే ధ్యేయం


తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు

సీతమ్మధార: వెలమల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సేవా సంఘం కమిటీ తీర్మానించింది. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని కార్యాలయంలో ఆదివారం సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు ప్రవేశపెట్టిన తీర్మానాలను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఉత్తరాంధ్ర వెలమల సెంట్రల్ ఆర్గనైజేషన్ వినతి మేరకు వెలమల సామాజిక భవనం నిర్మాణానికి నగరంలో 75 సెంట్ల స్థలం కేటాయించేందుకు అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత ఉత్తరాంధ్ర వెలమ సామాజిక భవనం అభివృద్ధి, మరమ్మతుల నిమత్తం ఆర్థిక వనరులు సమకూర్చుకోవాలని నిర్ణయించారు. దూర ప్రాంతం నుంచి వచ్చే వెలమ సామాజిక వర్గం వారికి, నిరుద్యోగులు, ఉద్యోగులకు అతి తక్కువ రుసుంతో వసతి కల్పించాలని తీర్మానించారు. సెంట్రల్ ఆర్గనైజేషన్ భవన మరమ్మతులకు అల్లు శంకరరావు విరాళం ప్రకటించారు. సంఘ అభివృద్ధి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని చెప్పారు. సంఘం అభివృద్ధికి సహకరిస్తున్న పెద్దలు, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు చొక్కాకుల వెంకటరావు, రొంగలి జగన్నాథం, సంఘం అధ్యక్షుడు చుక్క చినబాబు, కార్యదర్శి బండారు రామకృష్ణ, మిడతాన బాపు నాయుడు, చిరికి కొండల రావు, కె.వెంకట రావు, తమటపు కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడిగా భక్తులకు దర్శనమిచ్చిన అప్పన్న



సింహాచలం: సింహగిరిపై నిర్వహిస్తున్న రాపత్తు ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు ఆదివారం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శ్రీకృష్ణుడి అలంకరణలో దర్శనమిచ్చారు. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని శ్రీకృష్ణుడిగా అలంకరించి శ్రీదేవి,భూదేవి సమేతంగా ఒక పల్లకిలో.. ఆళ్వారులను మరో పల్లకిలో అధిష్టింపజేశారు. సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో ఘనంగా తిరువీధి నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, అర్చకుడు శ్రావణ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్‌బోర్డు సభ్యుడు వారణాసి దినేష్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.